వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 28, మే 2025 16 పేజీలు

# విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



కలెక్టర్ డాక్టర్ సత్యశారద

2లో



2వ పేజీలో...

# నకిలీ విత్తనాలు, ఎరువులపై.. నిఘా!

వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈనెల 27న ఋతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని జూన్ 12 నాటికి రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఈసారి తొందరగానే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడుతూ వస్తుంది. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని అదునులో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.


- నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్
- తనిఖీలు చేయనున్న టాస్క్ ఫోర్స్
- రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా
- జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాల కేటాయింపు
- 50శాతం రాయితీపై విత్తనాల సరఫరాకు ధరల నిర్ణయం

**అక్రమ దందాపై అప్రమత్తం**

వ్యవసాయ శాఖ అధికారులు కూడా వానాకాలం పంటల సాగు వివరాలను సిద్ధం చేసుకున్నారు. ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు ఈ వానాకాలంలో సాగు చేస్తారో కార్యాచరణను రూపొందించారు. అందుకు అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు. సీజన్ ప్రారంభమైందంటే మార్కెట్లోకి నకిలీ విత్తనాలు దర్శనమిస్తుంటాయి. ప్రతి సంవత్సరం ఈ తంతు జరుగుతూనే ఉంది. అక్కడక్కడ నకిలీ విత్తనాలు పట్టుబడటం కేసులు నమోదు చేయడం జరుగుతూ వస్తుంది. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు కమిటీగా ఏర్పడి ఎరువుల

# మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



2లో

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త : మహిళా సంఘాలలో ఉన్న మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఆదర్శమండల సమాఖ్య 14వ వార్షిక సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది.

# భూ సమస్యలను పరిష్కరించండి



2లో

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న వార్త 29వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు..

సతీష్ కుమార్ కాట్రాగడ్డ
పార్టనర్
ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్
సుధీర్ కుమార్ కాట్రాగడ్డ
మేనేజింగ్ పార్టనర్
ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్
రేపాల సత్యనారాయణ
పార్టనర్ ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్
ఈదునూరి వెంకటపాపిరెడ్డి
పార్టనర్ ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్
ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్
లింగాపూర్, మండలం వెంకటాపూర్,
భారత్ రైస్ మిల్లు
పస్రా, మండలం గోవిందరావుపేట, ములుగుజిల్లా


## నకిలీ విత్తనాలు, ఎరువులపై నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

దుకాణాలను తనిఖీ చేయడం సర్వసాధారణం. విత్తనాలను అమ్మే దుకాణాలను సైతం సందర్శించి తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు అమ్మకుండా అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఎరువులు, విత్తనాలపై సమీక్ష సమావేశం హైదరాబాదులో నిర్వహించి పలు సూచనలు చేశారు. నకిలీ ఎరువులు విత్తనాలు విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు ఎరువులపై నిఘా పెట్టారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి దాడులు నిర్వహించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయనున్నారు. పక్క రాష్ట్రాల నుండి తెలంగాణలోకి నకిలీ విత్తనాలు ఎరువులు రాకుండా ఉండేందుకు నియంత్రణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి అన్ని కంపెనీల విత్తనాలు ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొరత లేకుండా రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇక రైతులతో, ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో అవగాహన కల్పించనున్నారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ప్యాకెట్లు తప్ప విడి విత్తనాలు కొనవద్దని విత్తనాలను కొనుగోలు చేసుకున్న ప్పుడు దుకాణదారుల నుండి రసీదులు తప్పకుండా తీసుకోవాలని పంట సమయం ముగిసేంతవరకు ఖాళీ ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని ఈ సమావేశాల్లో రైతులకు అధికారులు సూచించనున్నారు. రైతు వేదికలలో సమావేశాలు రైతులతో ఏర్పాటుచేసి వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విషయంలో తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. కల్తీ విత్తనాలను ఎవరు అమ్ముతున్నారు, ఎక్కడ నిల్వలు ఉన్నాయి తదితర వివరాలను అధికారులు సేకరించి సమాచారాన్ని తెలుసుకొని దాడులు జరిపి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా ఈ వానాకాలం ఎన్ని నిధులు అవసరము అధికారులు నివేదికలను తయారు చేస్తున్నారు. ఎంతమంది రైతులకు అర్హత ఉంది, ఎన్ని నిధులు కేటాయించాలి తదితర వివరాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. పంటల బీమా పథకం కూడా సక్రమంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో ఉక్కు పాదం మోపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇక టాస్క్ ఫోర్స్ కమిటీలు దాడులు చేయనున్నారు. సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని అందుకు అనుగుణంగా వ్యవహరించనున్నారు. ఎరువుల , విత్తనాలు అమ్మే దుకాణాలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కూడా ఉన్నాయి. లైసెన్సు కలిగిన దుకాణాలలో మాత్రమే వీటిని అమ్మాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ అధికారుల అనుమతితో అమ్మాలి. నిబంధనలను అతిక్రమించి అమ్మితే చర్యలు చట్టపరంగా తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు వెనకాడవు. ఇది ఇలా ఉండగా వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభంలో భాగంగా పలుచోట్ల రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ముందుగా జీలుగు విత్తనాలు వ్యవసాయ భూముల్లో చల్లుతారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జీలుగు విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు కేటాయించారు. రైతులకు పంపిణీ చేయాల్సి ఉంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ముందుగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. జీలుగు విత్తనాలను ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, హర్యాన రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నారు. జనుములను ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా తో పాటు తెలంగాణలోని సిద్దిపేట నుంచి తెప్పించారు. పెల్లి పెసరలు ఎక్కువగా సిద్దిపేట నుంచి తెప్పిస్తుంటారు. విత్తనాభివృద్ధి సంస్థ ఈ విత్తనాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేయనున్నారు. పచ్చి రొట్టె విత్తనాలను 50 శాతం రాయితీ పై సరఫరా చేస్తారు. రైతులు విపరీతంగా యూరియా వాడుతుండడంతో వినియోగం తగ్గించేందుకు గాను ప్రభుత్వము రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలను అందజేస్తుంది. ఎకరంలో పది నుంచి 15 కేజీలు చల్లాల్సి ఉంటుంది. నెల రోజుల వ్యవధిలో ఏపుగా ఎదుగుతుంది. పూత దశకు రాగానే రైతులు పొలంలో కలియ దున్నుతారు. అనంతరము పాస్ఫేరను చల్లితే మొక్కలు పూర్తిగా కూలిపోయి ఎకరాకు 10 క్వింటాళ్ల పచ్చి రొట్టె తయారవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. ధరలను నిర్ణయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదునులోనే విత్తనాలను సరఫరా చేసి సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# మహిళలు ఆర్థిక పరిపృష్టి సాధించాలి

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, మే 27, ప్రభాతవార్త :** మహిళా సంఘాలలో ఉన్న మహిళలు ఆర్థిక పరిపృష్టి సాధించాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం ఆదర్శమండల సమాఖ్య 14వ వార్షిక సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయకరణం చేసి పేద, ఉన్నత వర్గాలకు తేడా లేకుండా అందరికి సమాన అవకాశాలు కల్పించిందని మహిళలకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగక పోవడం వల్ల వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిందన్నారు. మొదటగా సంఘాలకు రూపాయలు రెండు లక్షలు మాత్రమే వడ్డీలేని రుణాలు ఇచ్చేదని ప్రస్తుతం 20లక్షలకు పైగా ఇస్తున్నామన్నారు. వ్యవసాయంతో పాటు కుటీర పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ఏర్పరుచుకొని మహిళలు ఆర్థిక పరిపృష్టిని సాధించాలన్నారు. ఒక్కో మహిళకు రూపాయలు ఐదు నుంచి పదివేల ఆదయం వచ్చేటట్లుగా ప్రణాళిక వేసుకోవాలన్నారు. గ్రామాలలో మహిళలు నూటికి 80 శాతం వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటున్నారని వ్యవసాయమే కాకుండా ఇతర పరిశ్రమలపై ఆధారపడాలన్నారు. గతంలో వ్యవసాయ కుటుంబాలలో అన్ని రకాల ఉత్పత్తులు ఉండేవని ప్రస్తుతం పాలు, పండ్లు, కూరగాయలు సైతం బయటివారిపై ఆధారపడి జీవిస్తున్నామన్నారు. కుటీర పరిశ్రమలైన చిన్నతరహ పరిశ్రమలు నెలకొల్పాలన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళా సంఘాల అభివృద్ధి కోసం పటుపడుతామని ప్రతి ఒక్క మహిళ లక్షాధికారిగా ఎదగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పావులా వడ్డీ రుణాలు అందించామన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదుగాలన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా రూ.10 కోట్ల 30లక్షల రుణాలకు సంబంధించిన చెక్కును మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, తహసీల్దార్, రవికాంత్‌రెడ్డి, ఐకేపి ఏపిడి రేణుక, మండల సమాఖ్య అధ్యక్షురాలు వీణ, ఏపిఎం మహేందర్‌తో పాటు బ్యాంకు అధికారులు, వీవో అధ్యక్షులు పాల్గొన్నారు.





## భూ సమస్యలను పరిష్కరించండి

### –ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సిపిఎం విజ్ఞప్తి

**నర్సంపేట, మే 27, ప్రభాతవార్త :** నర్సంపేట డివిజన్‌లో పోడు భూములకు పట్టాలు ఇప్పించడం రెవిన్యూ ఫారెస్టు మధ్య ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గత ప్రభుత్వంలో రెవెన్యూ భూముల్లో పట్టాలు రద్దయిన వారందరికీ న్యాయం చేసి డివిజన్లోని వివిధ మండలాల్లోనూ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం వరంగల్ జిల్లా నాయకులు భూక్య సమ్మయ్య ఎమ్మెల్యేని విజ్ఞప్తి చేశారు. మంగళశారం నర్సంపేటలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చాలా మంది రైతుల రెవెన్యూ భూమి పట్టాలను రద్దు చేసినది వాటిని పునరుద్ధరించి నియోజకవర్గంలోని సాగునీటి సమస్యల పరిష్కారం కొరకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. నర్సంపేట నియోజకవర్గంలో అనేక సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేస్తున్న అనేక సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేస్తున్న బీసీ ఎస్సీ రైతులకు గత ప్రభుత్వం పట్టాలు ఇస్తానని భూ కొలతలు చేపట్టినది అక్కడక్కడ కొంతమంది గిరిజనులకు పట్టాలు ఇచ్చి బీసీ ఎస్సీ ఓసీ రైతులకు కొలతలు కొలిచి పట్టాలు ఇవ్వలేదన్నారు. వారికి గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోగా అనేకమంది రైతులపై అక్రమ కేసులు బనాయించి చాటా ప్రాంతాల్లో భూముల నుండి వెళ్లగొట్టారన్నారు. ఇప్పటికీ ఫారెస్టు అధికారులు వేధింపులు దాడులు కొనసాగతూనే ఉన్నాయన్నారు. అందుకోసం మీ ద్వారా పట్టాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బోళ్ల సాంబయ్య, ముంజల సాయిలు, యార ప్రశాంత్, నల్లబెల్లి మండల కార్యదర్శి కడియాల మనోహర్, మండల నాయకులు అక్కపెల్లి సుధాకర్, పుచ్చకాయల భాస్కర్ రెడ్డి, బొడిగే సమ్మయ్య, రాజు, పెండ్యాల సారయ్య, మాంకాల శ్రీనివాస్, ఎస్కేన్వర్, గోనె మల్లారెడ్డి, బస్సు కే మొగిలి, ఇండ్లకుమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు అందజేసిన డిపో మేనేజర్

### నర్సంపేట, మే 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు మంగళవారం డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల ప్రగతి చక్రం అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నర్సంపేట డిపోలో పనిచేస్తున్న ఉద్యోగులు కండక్టర్లు సంతోష్, స్రవంతి, రమేష్, సుమీల మరియు డ్రైవర్ అశోక్ రెడ్డి, మెకానిక్ రవి, రమేష్‌లకు డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి డిపో ఆదాయానికి కృషి చేసినందుకు ప్రగతి చక్రం అవార్డు ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఎంఎఫ్ ప్రభాకర్, సూపర్వైజర్లు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

### –కలెక్టర్ డాక్టర్ సత్యశారద

**నర్సంపేట, మే 27, ప్రభాతవార్త :** విత్తనాలను అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద హెచ్చరించారు. మంగళవారం నర్సంపేట పట్టణంలోని పరమేశ్వర విత్తన విక్రయ దుకాణం, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలను కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్, రసీదు పుస్తకాలు, ధరల పట్టిక, తూకం యంత్రం, విత్తన ప్యాకెట్లను పరిశీలించారు. గీసుగొండ మండల కేంద్రంలోని రాశి సీడ్స్ కంపెనీ గోడౌన్‌ను తనిఖీ చేసి గోడౌన్ స్టోరేజ్ పాయింట్ నుండి ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాలకు పంపిణీ ప్రక్రియను స్టాక్, రసీదులు, బిల్లులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని, సంబంధిత కంపెనీ పేరుతో రసీదు తప్పనిసరిగా రైతులకు అందించాలని ఆదేశించారు. కల్తీ, నాణ్యత లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లావ్యాప్తంగా నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీసు, వ్యవసాయ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీంలను నియమించి నిత్యం విత్తనాల దుకాణాలపై నిఘా పెట్టి తరచుగా తనిఖీలు నిర్వహిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ ధరలకు అమ్మితే షాపు లైసెన్స్ రద్దుచేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దుకాణంలో నిల్వల వివరాలను ప్రతిరోజు వ్యవసాయ శాఖ అధికారులకు అందించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏడీప దామోదర్, వ్యవసాయ అధికారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ తో పరేషాన్

( పరకాల ప్రభాత వార్త)

పరకాల పట్టణంలో పలు హోటళ్లలో కుళ్లిన మాంసం.. చెడి పోయిన కోడి గుడ్లు.. పాడైన కూరగాయలతో వంటకం.. ఇది పట్టణంలోని కొన్ని హోటళ్లలో పనితీరు.. ఆకలితో హోటళ్లలో భోజనం చేసేందుకు వెళ్లిన వారు.. పాడైన ఆహారాన్ని తింటూ రోగాల పాలవుతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పల్లెలు, పట్టణాల్లో సీజనల్ వ్యాధుల భయం కనిపిస్తోంది. ఈ సమయంలో కల్తీ ఆహారం తీసుకున్నా.. నాణ్యతా ప్రామాణాలు పాటించని చిరుతిండ్లు తిన్నా రోగాల భారిన పడక తప్పదు. నాసీరకం, కల్తీ పదార్ధాలు, సరుకులతో వంటలు చేస్తున్నారు. దీంతో అనేక మంది ప్రజలు అనారోగ్య పాలై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న పట్టించుకోవాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ లాంటి అధికారులు పత్తకు లేకుండా పోయారు. దీంతో హోటళ్ల యజమానులు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.అయితే ఫుడ్ ఆఫీసర్ల విభాగం, ఆరోగ్య విభాగం అధికారులు కొంత మంది మామూళ్ల మత్తు వీడటం లేదు. హోటళ్ల తీరుపై ఫిర్యాధులు అందుకున్నా తనిఖీలు మాత్రం చేయడం లేదు. దీంతో పరిస్థితి అదుపుతప్పిందని అనేక మంది ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కొన్ని సంస్థలను యాప్ ల ఆధారంగా ఇళ్లకు ఆహారాన్ని చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. హోటళ్లు, దాబాలు ప్రమాణాలకు అణుగుణంగా ఆహారాన్ని వండి విక్రహిస్తున్నాయి. కానీ అనేక మంది కనీస ప్రామాణాలు పాటించడం లేదు. చాలా మంది యాజమానులు ఒక్కసారే మటన్, చికెన్ పట్టుకు వచ్చి ఫ్రీజ్ లో పెడుతున్నారు. దానిని పది రోజులకు పైగానే ఉంచడం.. ఫ్రిజ్ లు కూడ సరింగా పనిచేయక పోవడంతో చికెన్, మటన్ కు బూజు వచ్చి కుళ్లి పోతోంది. వచ్చిన బూజును తొలగించి పాడైన మాంసాన్ని మసాలతో వేడివేడిగా వండి విక్రహిస్తున్నారు. ఇంకొందరు తక్కువ ధరకు వస్తున్నాయన్న ఉద్దేశంతో కుళ్లిన కోడి గుడ్లను తెచ్చి వండి హోటల్ కు వచ్చిన వారికి సరఫరా చేస్తున్నారు. ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పేర్కొంటున్నారు.తినే ముక్క భద్రమేనా...మనం తింటున్న మాంసం ఎంత భద్రం. ఇది హోటళ్లో భోజనం చేస్తున్న వాళ్ళ సవా లక్ష ప్రజల ప్రశ్న. హోటళ్లలో బోజనం చేసే భోజన ప్రియులు ఆందోళన చెందుతున్నారు. దళారులు కక్కుర్తి పడి రోగాలు వచ్చిన జీవాలను తెచ్చినా.. కల్తీ మాంసం అమ్ముతున్నారు. అమ్మినా ఇక్కడ పర్యవేక్షి ంచాల్సిన వ్యవస్థ సక్రమంగా పనిచేయక పోవడంతో ఇక్కడి ప్రజలను ఆందోళనకు చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా ప్రజల విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఇలాంటి హోటళ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.అడుగు పెడితే ఒట్టు... ఆహార తనిఖీ అధికారులు ఫుడ్ ఇన్స్పెక్టర్లు అటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు ఎందరో వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారలు పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు ఆరోణలు చేస్తున్నారు. అయితే కొన్ని హోటళ్ళ యజమానులు నెల వారి మామూళ్లను ఇస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

# నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ నిషేధిత గంజాయి పట్టివేత.

శాయంపేట, మే 27, (ప్రభాతవార్త)

శాయంపేట మండలం మాందారిపేట ప్రధాన రహదారి నుండి అక్రమంగా తరలిస్తున్న సుమారు మూడు లక్షల పదివేల విలువగల అందాల 6 కిలోల 85 గ్రాముల నిషేధిత ఎండు గంజాయిని శాయంపేట పోలీసులు పట్టుకున్నారు.నిందితుని వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్, మొబైల్ ఫోన్లు, లాప్టాప్ స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం శాయంపేట పోలీస్ స్టేషన్ లో



ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పరకాల రూరల్ సీఐ పి.రంజిత్ రావు వివరాలను వెల్లడించారు. శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి మాందారిపేట ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించగా ఆ వ్యక్తిని పట్టుకొని విచారించగా మహారాష్ట్రా చంద్రపూర్(దత్త్ టెంపుల్) ప్రాంతానికి చెందిన 29 ఏండ్ల, సయ్యద్ షారుక్ జాకీరుద్దీన్ అహ్మద్, ఒరిస్సా కు చెందిన జితేంద్ర కుమార్ నుండి ప్రభుత్వ నిషేధిత ఎండు గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారని,నిందితునీ బ్యాగులో సుమారు 6 కిలోల 85 గ్రాముల గంజాయి మొబైల్ ఫోన్, లాప్టాప్ స్వాధీన పరచుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మొత్తం గంజాయి విలువ 3,10,000 ఉంటుందని తెలిపారు.గంజాయిని తరలిస్తున్న నిందితునిపై శాయంపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు పంపింగా జితేంద్ర అను వ్యక్తి పరారిలో ఉన్నట్లు సీఐ వెల్లడించారు.నిందితుని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ జక్కుల పరమేష్, హెచ్ సి లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది ప్రసాద్, శివ వెంకటప్రసాద్, ఖలీద్, నరేష్ లను అభినందించారు.

# తక్కువ బస్సులు ఎక్కువ ప్రయాణికులు!!

## మహాలక్ష్మి పథకంతో కిటకిటలాడుతున్న బస్సులు!!

## ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు

(పరకాల ప్రభాత వార్త)

ఆర్టీసీ బస్సుల్లో మహిళా మణులకు ఉచితంగా ప్రయాణం చేసేందుకు ప్రవేశపెట్టిన మహాలక్షి ్మ పథకం ద్వారా రోజుకు వందల సంఖ్యలో మహిళలు ప్రయాణం చేయడంతో బస్సులు తక్కువగా నడపడం ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో బస్సుల్లో ప్రయాణికులతో బస్సు కిక్కిరిసిపోయి ఇబ్బందులు పడుతూ ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. మహిళలకు బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పించిన బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ఆర్టీసీ అధికారులు ఉన్న బస్సులను ఎక్కువ శాతం పట్టణ ప్రాంతాలకు నడుపుతున్నారు. దీంతో పరకాల నుండి హన్మకొండ వెళ్లే మార్గానికి ఎక్కువ బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు ప్రయాణించడం వల్ల ఒక్కొక్క బస్సుల్లో కాలు పెట్టే స్థలం లేక ప్రయాణికులు బస్సు సీట్లనే కాకుండా బస్సులో నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. మహిళలు ఎక్కువ ప్రయాణం చేయడంతో పురుషులు డబ్బులు పెట్టి టికెట్ తీసుకుని కూడ బస్సుల్లో సీట్లు లభించక ఒక్కొక్కసారి బస్సుల్లో నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందని పురుషులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం ఎక్కువ ప్రయాణించే మార్గాలకు బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు ఇబ్బందులకు కలగకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మహాలక్షి ్మ పథకంతో బస్సుల్లో మహిళలు ప్రయాణించేటప్పుడు రోజు సీట్ల కోసం గొడవలు చేసుకోవడం సాధారణంగా జరుగుతుంది. ఈ విషయం అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం ఆర్టీసీకి ఆదాయం వస్తుందని చూస్తున్నారు తప్ప ప్రయాణికుల ఇబ్బందులను పట్టించుకోవడంలేదని ప్రజలు పేర్కొంటున్నారు. మహాలక్షి ్మ పథకంతో బస్సుల్లో ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో బస్సులలో చాలామంది మహిళలు పురుషులు సైతం కాలు పెట్టని స్థలం లేకున్న ఇబ్బందులు పడుతూ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు దూర ప్రాంతాలకు అధిక బస్సులను నడిపిస్తున్నారు. మారుమూల గ్రామాలకు బీటీ రోడ్లు ఉన్న ఆర్టీసీ అధికారులు బస్సులను నడపకపోవడంతో గ్రామీణ ప్రాంత మహిళలు మహాలక్షి ్మ పథకంకు నోచుకోవటం లేదని చాలామంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు సర్వే చేసి ఎక్కువ ప్రాంతం ప్రయాణించే రూట్ లకు ఎక్కువ బస్సులు నడపాలని ప్రయాణికుల ఇబ్బందులను తొలగించే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# కండక్టర్ డ్రైవర్ లే మా సంస్థకు హీరోలు

## సరస్వతీ పుష్కరాలకు కాళేశ్వరం కు 4 లక్షల 36వేల 189 మంది ప్రయాణించారు

## ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

మే 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

సరస్వతి పుష్కరాలకు వరంగల్ రీజియన్ నుండి 4 లక్షల 36 వేల 189 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారని సంస్థకు కు 6 కోట్ల 29 లక్షల 94 వేల 460 రూపాయల ఆదాయం వచ్చిందని దానికి కారణం కండక్టర్, డ్రైవర్ లేనని పుష్కర ప్రయాణికుల కోసం కండక్టర్ డ్రైవర్లు కష్టపడి పని చేశారని వారి వల్లే ఇంత ఆదాయం వచ్చిందని ఆర్టీసీ వరంగల్ డిజిటల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్త తెలియజేశారు. కండక్టర్ డ్రైవర్ లే మా సంస్థ హీరోలని వారి వల్లే ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తుందని అన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం అమలు కు కండక్టర్, డ్రైవర్లు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ప్రభుత్వ పథకాల్లో ఒకటైన మహాలక్ష్మి పథకం అమలులో కండక్టర్ డ్రైవర్ల పాత్ర ఎనలేని వారి వల్లే మహాలక్ష్మి పథకం విజయవం తమైందని అన్నారు. సరస్వతీ పుష్కరాలకు వరంగల్ రీజియన్ నుంచి ది 15. 5. 2025 నుండి 26. 5. 2025 వరకు మొత్తం 1503 బస్సుల తో మొత్తం 5047 ట్రిప్పులు నడిపామని, అలాగే 6285 86 కిలోమీటర్లు నడిపామని అన్నారు.


**Before the authorities of SHO Subedari, Hanumakonda Dist**

***AFFIDAVIT***

1. **DONGALA SWARUPA, W/o. AJAY KUMAR,** Aged 48 years, Occu: House wife, R/o. H.No. 2-4-652/A, Ram Nagar, Hanumakonda Dist, do hereby solemnly affirm and state on oath as under:

1. That I am the deponent herein, hence Filling this affidavit.
2. That I am the absolute owner and possessor of the Agriculture land in Sy.No. 43/A to an extent of Ac. 2-00Gts, in Sy.No. 55/B to an extent of Ac.1-36Gts, in Sy.No. 56/A to an extent of Ac. 1-10Gts, respectively total to an extent of Ac. 5-06Gts, situated at Rajipeta Village, Parakal Mandal, Hanumakonda Dist, vide Pattedar Pass Book No. T22100190126, Khatha No. 331.
3. That I have acquired the above said land from my Father.
4. That I have lost the said original Patta Pass Book While House Shifting at Hanumakonda and not traced at till today.
5. That I am not deposited nor mortgaged the said Original Patta Pass Book at any financial institutions or any Banks or at anywhere.
6. Hence I request the authorities to accept the same and issue the police certificate to me.
7. If the above information found false on enquiry I will be held responsible.

DEPONENT

**Ch. AGA REDDY**
B.Sc., LL.B.
Advocate Notary
FOR HANUMAKONDA & KAZIPET
HANUMAKONDA DIST. T.S. INIDA


# తీర్థయాత్రలు వెళ్లే ప్రయాణికుల కోసం రైల్వేశాఖ ప్రత్యేక ప్యాకేజీ

మే 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర ఎస్సి జెడ్బిజి 44):ఈ యాత్రలో (కాశీ)వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. . ఈ యాత్ర సికింద్రాబాద్ ,భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్,భువనేశ్వర్.మీదుగా.వెళ్తుంది. .ప్యాకేజీ 2: (ఐదు జ్యోతిర్లింగ యాత్ర – ఎస్సి జెడ్బిజి 43): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ – ఓంకారేశ్వర్) – త్రయంబకేశ్వర్ భీమశంకర్ – ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్ / ఓంకారేశ్వర్ / త్రయంబకేశ్వర్ / భీంశంకర్ / ఘృష్ణేశ్వర్ / ఎల్లోరా / మోవ్/ నాగ్పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14700, 3 ఏసీ ధర 22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ్ఖేడ్ మరియు పూర్ణ మీదుగా వెళ్తుంది.సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712, 9281495845,9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు. డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి టూరిజం.



# కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలి

### ఎన్ కౌంటర్ లను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి

### బూటకపు ఎన్ కౌంటర్ వల్లే శవాలను ఇచ్చేందుకూ భయం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల రెండవ రోజు మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేంద్రం చేసిన బూటకపు ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. చత్తీస్ ఘడ్ లో జరిగింది బూటకపు ఎన్ కౌంటర్ అయినందు వల్లనే నక్సల్ శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు భయపడుతున్నారని విమర్శించారు. ఈ దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులను పట్టుకోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని, అందుకే దేశ పౌరులైన మావోయిస్టులను చంపి ప్రధాని నరేంద్ర మోడీ సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులతో చర్చలకు సిద్ధపడిన కేంద్రం ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరిపేందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. టెర్రరిస్టులకంటే మోడీకి కమ్యూనిస్టులంటేనే భయమని, అందుకు ఎన్ కౌంటర్ ల తరువాత శవాలను ఇచ్చేందుకూ భయపడుతున్నాడని అన్నారు. ఇటీవల కాలంలోనే వందలమంది మావోయిస్టులను చంపివేశారని, కమ్యూనిస్టులను తుడిచి పారేస్తామని మోడీ, అమిత్ షా ప్రగల్భాలు పలుకుతున్నారని, అలాంటి వారందరికి హిట్లర్, ముస్సోలినీ గతే పడుతుందని హెచ్చరించారు. దేశంలో అన్ని ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలని, అందరూ ఏకమైతే ఎదుర్కొనే శక్తి బూర్జువా పార్టీలకు ఉండదని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ తో జత కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని, అది కేసిఆర్ కు కవిత రాసిన లేఖతో స్పష్టం అయిందని అన్నారు. దేశంలో అంబానీ, ఆదానీలకు ఊడిగం చేసే మోడీతో జతకట్టేందుకు సిద్ధపడుతావా కేసిఆర్ అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులను బతికించుకోవాల్సి న అవసరం ప్రజలకు ఉందని అన్నారు. ఎన్నో పార్టీ లు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజాప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్ల కావస్తుందని, వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలిసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావురెండవ రోజు సిపిఐ మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభను ప్రారంభించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మార్చివేసి మను వాదాన్ని తీసుకువచ్చేందకు ప్రయత్నిస్తున్నదన్నారు. అలాగే ఆపరేషన్ కగార్ పేరుతో, వక్ఫ్ బిల్లు పేరుతో దాడి తీవ్రం చేస్తూ ముస్లింలు, క్రిష్టియన్ లను, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారన్నారు. అందుకే దేశంలో అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం పెరిగిందని, ప్రపంచంలో మన దేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దొంగ లెక్కలు, మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంపద రెట్టింపు కాలేదని, కేవలం అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయమే పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మన పాత్ర ఉందని, అసెంబ్లీలో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై గళమెత్తడంలో ముందున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే సిపిఐ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ ను రాష్ట్ర రెండో రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, హైదరాబాద్ మాదిరిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని, సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని, స్థానికులకు ఉద్యోగాలు రావాలన్నారు. వీటి సాధన కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మహాసభల ఆహ్వాన సంఘం అద్యక్షుడు నేదునూరి రాజమోళి మాట్లాడుతూ హసన్ పర్తి మండలంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. మండలంలో ఎందరో కమ్యూనిస్టు వీరులు ప్రజల కోసం పోరాడి అమరులయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత సిపిఐ జిల్లా మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభకు అద్యక్షవర్గంగా మంచాల రమాదేవి, బత్తిని సదానందం, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, వేల్పుల సారంగపాణి, మాలోతు శంకర్ వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా,పనాస ప్రసాద్, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి త్రి, ఎన్. అశోక్ స్టాలిన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా పాల్గొన్నారు.





## భూ సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర చాలా కీలకమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం వరంగల్ దేశాయిపేట లోని సి కె ఎం కళాశాలలో లైసెన్స్ సర్వేయర్‌లకు సర్వే సెటిల్‌మెంట్, భూ రికార్డుల శాఖ ద్వారా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలు పరిష్కారం కోసం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజు భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ చట్టం అమలులో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్రంలో 6 వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్‌లను నియమించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నోటిఫికేషన్ జారీ చేసి, వారిని ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లాలో 315 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్‌లకు సోమవారం నుంచి 50 రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారికి అనుభజ్ఞులైన రిటైర్డ్ సర్వేయర్లు థియరీతో పాటు ప్రాక్టికల్‌గా శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం పరీక్ష ఉంటుందని, అందులో ఉత్తీర్ణులైన వారినే సర్వేయర్లుగా నియమిస్తామన్నారు. ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించిన సర్వే ఎఫ్ లైన్ వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకించి రెవెన్యూకు చెందిన గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారం కోసం నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు.ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్‌లు చేసిన భూ సర్వేను ప్రభుత్వ సర్వేయర్‌లు పరిశీలన చేసి, మ్యాప్ రూపొందిస్తారని కలెక్టర్ అన్నారు. భూ భారతి చట్టం అమలు కోసం ఎంపిక చేసిన లైసెన్స్‌డ్ సర్వేయర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభ్యర్థులకుశిక్షణ మెటీరియల్ కిట్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి త్రి, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి దేవరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, పర్యవేక్షకులు అబూతల్హా, డిప్యూటీ సర్వేయర్ ప్రభాకర్ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మారెడ్డి పాల్గొన్నారు.





## హాస్టల్స్ మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ పున: ప్రారంభానికి మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలి ......

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

వరంగల్ కలెక్టరేట్ మే 27 ప్రభాతవార్త :

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారంఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ హాస్టళ్లలో మౌలిక సదుపాయాల ఏర్పాట్ల పై ఆర్సిఓలు ప్రిన్సిపాల్స్ తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి త్రి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సౌజన్య, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్ గార్లతో కలిసి సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్ మరియు రెసిడెడియల్ స్కూల్స్ ప్రారంభోత్సవానికి ముందుగానే హాస్టల్స్ స్కూల్స్ కొత్తధనం సంతరించేలా మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా ఆర్సిఓలను ఆదేశించారు.హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు సురక్షి తంగా, ఆరోగ్యంగా, గౌరవప్రదంగా జీవించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జూన్ 12న పాఠశాలల ప్రారంభోత్సవానికి ముందే యూనిఫాం స్టిచ్చింగ్ అయి పంపిణీకి సిద్ధంగా ఉండాలని, పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ,త్రాగుటకు స్వచ్ఛమైన నీరు, వాటర్ ట్యాంకుల బ్లీచింగ్ పౌడర్తో క్లోరినేషన్, మురుగు నీటి కాలువలు శుభ్రత,బాత్రూంల లో మౌలిక సదుపాయాలతో పాటు గీజర్ రిపేర్లు, ఎలక్ట్రికల్ వైరింగ్,లైట్లు తదితర ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికలతో పనులు పూర్తి చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు.హాస్టల్ లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని అందులో ముఖ్యంగా మునగ,పొనగంటి,కరివేప తదితర మొక్కలు పెంచేందుకు ప్రణాళికలు చేయాలని అన్నారు.సమయానుసారంగా హాస్టళ్లను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల నుండి నేరుగా అభిప్రాయాలు తీసుకుని అవసరాలను గుర్తించాలని అన్నారు.స్కూల్స్ కి వచ్చే పిల్లలకు కొత్తదనాన్ని చూపించేలా నూతన ఒరవడి చూపాలి అందుకు ప్రిన్సిపాల్లు, టీచర్లు బాధ్యత తీసుకోని పిల్లల పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. అదేవిధంగాహాస్టల్స్ లో కంప్లైంట్స్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని సూచిస్తూ,కంప్లైన్ బాక్సులే అవసరం లేకుండా మీ ఉపాధ్యాయ విద్యుక్త ధర్మాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి విద్యార్థిని విదార్థులకు హెల్త్ కార్డులు ఇస్తూ నెలకు ఒక్కసారి హెల్త్ చెకప్ చేస్తూ పిల్లల ఆరోగ్య పరిస్థితులను పేరెంట్ టీచర్స్ కమిటీ మీటింగ్ లో తల్లిదండ్రులకు తెలిపేవిందంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమానికి సంబంధిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ ప్రిన్సిపాల్స్, ఆర్ సి ఓ లు పాల్గొన్నారు.



## పంచాయతీల గోస తీర్చిన కాంగ్రెస్ సర్కారు!!

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్

*పరకాల మే 27 (ప్రభాత వార్త)*

కాంగ్రెస్ సర్కారు పంచాయతీల గోస తీర్చిందనీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం గత బీఆర్ఎస్ సర్కారు నిరక్ష్యంతో రాష్ట్రంలోని పంచాయతీలకు బిల్లులు రాక, పనులన్నీ పడకేశాయని అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు కుంటు పడ్డాయనీ, సకాలంలో బిల్లులు అందక కాంట్రాక్టర్లు, పారిశుధ్య కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించేందుకు నాటి సర్పంచ్ లు అప్పుల పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ డీ ఎఫ్ నిధులను కూడా సకాలంలో విడుదల చేయకపోవడంతో అనేక పనులు అర్ధాంతరంగా నిలిచిపోయినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పంచాయతీలకు పెండింగ్ లో ఉన్న దాదాపు 10 వేల బిల్లులను విడుదల చేసినట్టు తెలిపారు. ఏకంగా 153 కోట్ల రూపాయలను తెలంగాణ కాంగ్రెస్ సర్కారు విడుదల చేయడంతో పంచాయతీలకు ఇబ్బందులు తొలగినట్టు వివరించారు. అంతేకాకుండా పాత బకాయిలన్నింటినీ విడుదల చేసి, 2024 ఆగస్టు వరకు పెండింగ్ లో ఉన్న రూ.10 లక్షల లోపు బిల్లులకు ప్రాధాన్యత నిచ్చినట్టు వెల్లడించారు. వాటన్నింటినీ ఒకే విడతలో చెల్లించడంతో 9,990 బిల్లులను క్లియర్ అయినట్టు వివరించారు. కేవలం పెండింగ్ బిల్లులు మాత్రమే కాదనీ, స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ కింద చేపట్టిన వివిధ పనులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రూ.85 కోట్లు విడుదల చేసిందన్నారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, డ్రయినేజీ వ్యవస్థలు, సామాజిక సౌకర్యాల కల్పన వంటి పనులకు ఈ నిధులు ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో గత సర్పంచ్ లు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి

### టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్

*పరకాల మే 27 (ప్రభాత వార్త)*

తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభకు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్ కోరారు. టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 31న 25 సంవత్సరాల సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుంచి జర్నలిస్టు సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. మంగళవారం పరకాల పట్టణంలోని అమరధామంలో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2001 మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించిందన్నారు. నాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎఫ్ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా హైదరాబాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్టుల జాతర'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్ని రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు తరలి రావాలని అన్నారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ అధ్యక్షతన రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ,వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ నాయకులు బొమ్మగాని ఆదర్శ్ ,దొమ్మటి శ్రీకాంత్, పరకాల యూనియన్ నాయకులు, పరకాల, శాయం పేట ,నడికూడ మండలాల నుంచి జర్నలిస్టులు పాల్గొన్నారు.



## యంసిపిఐ (యు ) కుల్దీప్ సింగ్ పార్టీలో చీలిక

### అందుకే వెంకట్ రెడ్డి, చందర్ రావు యంసిపిఐ ఏర్పాటు

### చీలికలు, ఎవరి ప్రయోజనాల కోసంఓంకార్ అభిమానుల్లో ఆందోళ

*మే 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఈ మధ్య కాలంలో యంసిపిఐ (యు) లో కుల్దీప్ సింగ్ కార్యదర్శిగా మద్రెడ్డి వెంకటరెడ్డి, మోర్తాల చందర్ రావు, లింగంపల్లి, శ్రీనువాస్ రెడ్డి లు పోటీ వర్గం గా ఏర్పడి అప్పుడు అప్పుడు కొన్ని కార్యక్రమాలు చేసినారు. జాతీయ ఎన్నికల కమిషన్ గుర్తించి పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మద్దికాయల ఓంకార్ నిర్మాణం చేసిన పార్టీ కి జాతీయ కార్యదర్శిగా పనిచేసిన యండి గౌస్ కరోనా సమయం లో అనారోగ్యంతో మరణించారు, వారి స్థానంలో మద్దికాయల ఓంకార్ తనయుడు మద్దికాయల అశోక్ జాతీయ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ దేశ వ్యాప్తంగా పర్యటించి కమ్యూనిస్టు లను ఏకం చేసె లక్ష్యం తో పని చేస్తున్న తీరు గత నవంబర్ లో దేశవ్యాప్తంగా పదిహేను కమ్యూనిస్టు పార్టీ లతో హైదరాబాద్ లో జాతీయ సదస్సు నిర్వహించారు. ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు పేరుతో ఘనంగా మే 12 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కమ్యూనిస్టు పార్టీ లను ఒక వేదికపైకి తెచ్చారు. ఇదే ఒరవడి లో వివిధ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు ఈ మధ్యకాలంలో యంసిపిఐ(యు) లో ఉన్న భిన్నాభిప్రాయాలు, విబేధాలు పార్టీలో చీలిక తో వేరు వేరుగా కొనసాగెంత లేవని రాజస్థాన్ లో మద్దికాయల అశోక్, కుల్దీప్ సింగ్ ఉభయులు ముఖ్యులు సమావేశం జరిపి ఒకే నిర్మాణం తో ముందుకు వెళ్ళాలి అని , మద్దికాయల అశోక్ నాయకత్వం లో దేశం లో ఆర్ యం పి ఐ యంసిపిఐ(యు) లు కలిసి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ గా ఏర్పడటమే కాకుండా ఇంకా కొన్ని కమ్యూనిస్టు పార్టీ లతో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఓం వైపు కమ్యూనిస్టు ల ఐక్యత కోసం ప్రయత్నాలు చేస్తున్న సమయంలో యంసిపిఐ(యు ) కుల్దీప్ సింగ్ ఆద్వర్యంలో పని చేస్తున్న ఆంధ్ర, తెలంగాణ లో ఒకరిద్దరు యంసిపిఐ అనే పేరుతో వరంగల్ లో రాష్ట్ర మహాసభలు జరుపుకోవడం దానికి ఆలిండియా కార్యదర్శి గాని, ఇతర రాష్ట్రాల నుంచి కేంద్ర నాయకత్వం ఎవరు హాజరు కాకపోవడంతో. కుల్దీప్ సింగ్ ఆద్వర్యంలో ఉన్న యంసిపిఐ(యు ) లో చీలిక ఏర్పడ్డ తీరు వామపక్ష శ్రేణుల్లో గందరగోళం ఏర్పడుతుంది. మరోవైపు మద్దికాయల అశోక్ నేతృత్వంలో ఇటీవలే కుల్దీప్ సింగ్ ఇతర యంసిపిఐ(యు ) నాయకత్వం ఐక్యత చర్చలు ఒక కొలిక్కి రాగా ఇన్ని రోజులు కుల్దీప్ సింగ్ తో యంసిపిఐ(యు ) గా ఏర్పడ్డ నాయకత్వం లో ఆంధ్ర , తెలంగాణ లో కొందరు నాయకులు చీలిక తెచ్చి కుల్దీప్ సింగ్ తో తెగతెంపుల లో భాగమే వరంగల్ లో ఒకరిద్దరు చేస్తున్న యంసిపిఐ రాష్ట్ర మహాసభ ల హడావుడి అని తెలుస్తోంది. మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ ఎన్నో త్యాగాల తో ఏర్పడగా ఈ మధ్య ఏర్పడిన పరిణామాలు ఓంకార్ అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*మే 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నేడు బుధవారం అనగా ది 28. 5. 2025 న టిజిఎస్ ఆర్టిసి వరంగల్ 1 డిపోలో ప్రయాణికుల సౌకర్యార్థం డయల్ యువర్ డి ఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ అర్పిత ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, పాలకుర్తి, తరిగొప్పుల తదితర రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ అర్పిత ఒక ప్రకటనలో కోరారు.






## విత్తనాల కొరత లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.

*హసన్ పర్తి, మే 27, ప్రభాతవార్త.*

రానున్న వంట కాలంలో రైతులకు ఎలాంటి విత్తనాల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మంగళవారం 66వ డివిజన్ హసన్ పర్తి లో పలు ఫర్టిలైజర్ షాపుల తో



పాటు ఆగ్రోస్ షాపులను తనిఖీ చేశారు. స్థానిక లక్ష్మీ ఫర్టిలైజర్ షాప్ యజమాని లెక్కల పున్నం చందర్ రెడ్డి ని వివిధ రకాల విత్తనాల నిలువలను, ఎరువుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వాటి యొక్క నిలువలు ఏ విధంగా ఉన్నాయో ప్రత్యక్షంగా గోదాం ను తెరిపించి పరిశీలించారు. విత్తనాలు పాడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. అదేవిధంగా స్థానిక మండల వ్యవసాయ అధికారి అనురాధను మొత్తం మండల వ్యాప్తంగా ఉన్న షాపుల వివరాలు వాటిలో ఉన్న నిలువల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమయంలోనైనా రైతులకు కావలసిన విత్తనాలను, ఎరువులను అందించుటకు సిద్ధంగా ఉండాలని ఆమెకు సూచించారు. కలెక్టర్ తో పాటు వ్యవసాయ జిల్లా అధికారులు ఉన్నారు.

## 2019 మోటార్ వాహనాల చట్టాన్ని సవరించాలి

### ఆటో కార్మికులకు 12 వేల బృతిని వెంటనే ఇవ్వాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

*మే 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటారు వాహనాల చట్టాన్ని సవరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఆటో యూనియన్ జిల్లా నాయకులు మందుల శ్రీనివాస్ అధ్యక్షతన ట్రాన్స్ పోర్ట్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ రవాణా రంగం ఆర్థిక వ్యవస్థకు వెన్నముఖ లాంటిదని, అలాంటి రోడ్డు రవాణా రంగ వ్యవస్థకు సంక్షేమ బోర్డును దేశంలో గాని రాష్ట్రంలో గానీ ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకపోగా తమ సొంత కష్టార్జితంతో వాహనాలను కొని ప్రజలకు సేవ చేస్తున్న కార్మికులను గుర్తించకపోగా ఆటో కార్మికులు సంపాదించిన డబ్బులను గుల్ల చేసే విధంగా 2019 మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకొని వచ్చిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. 2019 మోటార్ వాహనాల చట్టం లో "సెక్షన్ 93 అగ్రిగేటర్" అనే పదాన్ని చేర్చి చిన్న చిన్న వాహనాలను కూడా కార్పొరేట్ సంస్థలకి అప్పగించేందుకు ఆ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఇప్పటికే ఓలా, ఊబర్, రాపిడో, పోర్టర్, లాంటి బడా కార్పొరేట్ సంస్థలు వచ్చి ఆటో కార్మికుల పుట్ట కొడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు దీనికి వ్యతిరేకంగా రాబోవు




కాలంలో రవాణా రంగ కార్మికులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు 12వేల, ఆటో బృతిని ఇస్తామని చెప్పి 18 నెలలు గడిచిన ఇప్పటివరకు ఇవ్వకపోవడం అన్యాయమని తక్షణమే ఆటో బృతిని కార్మికులకు అందజేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. రవాణా రంగ కార్మికుల పై ఫైనాన్స్ సీజర్ల వేధింపులను అరికట్టాలని ప్రభాకర్ రెడ్డి కోరారు ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ జిల్లా కన్వీనర్ ధరావత్ భాను నాయక్, లింగమూర్తి, ఇంజపల్లి రాజు, ఇమ్మడి సుధాకర్, ఎండి కుదాన్, కే. సమ్మయ్య, ఎర్రం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టిసారించాలి

## - ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన వేగవంతం చేయాలి
## - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
మండలాలు, పురపాలిక వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణపై ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం, జిల్లా కేంద్రంలోని మండలపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఎల్ఆర్ఎస్, ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆయా మండలాలు, పురపాలిక వారీగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ వివరాలపై క్షుణ్ణంగా చర్చించి, దిశానిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25శాతం రాయితీ వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈనెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల క్రమబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లపథకం కింద పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఈ పరిశీలనను మరింత వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేస్తూ గడువులోగా సర్వేపూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతీగ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించాలని, ప్రజలకు నిత్యంఅందుబాటులో ఉండాలని, గ్రామంలో ఎక్కడా నీరునిలువ లేకుండా చూసుకోవాలని, తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పైప్‌లైన్‌లలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే సరిచేయించాలని సూచించారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించే చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి, సెగ్రిగేషన్ చేయించాలన్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి విక్రయించాలని వివరించారు. అలాగే పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గాను ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, అటువంటి ప్లాస్టిక్ వస్తువులను ప్రజల వద్ద నుంచి ప్రత్యేకంగా సేకరించి, ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ స్వరూప, ఎంపిడిఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

జనగామ టౌన్, మే 27 ప్రభాతవార్త :
ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ఆరవరోజు ప్రశాంతంగా కొనసాగాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 1433మంది విద్యార్థులకు గాను 71మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా, 1362మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్షకు మొత్తం 360మంది విద్యార్థులకు గాను 28మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 332మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మంగళవారం జరిగిన పరీక్షా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ జనగామ, దేవరుప్పుల, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారని, డెక్ సభ్యులు జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, జఫర్‌గడ్ పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేపట్టారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జనగామలోని పరీక్ష కేంద్రాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. బోర్డు అబ్జర్వర్ మధ్యాహ్నం జరిగిన ద్వితీయ సంవత్సరం జరుగుతున్న పరీక్షా కేంద్రాలను సందర్శించి ఒక మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు చేశారని తెలిపారు. కాగా, నేటితో జనరల్ విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఆయన తెలిపారు.

## జనగామ టు నిజామాబాద్ డీలక్స్‌బస్సు సర్వీస్లు ప్రారంభం
### - డీపో మేనేజర్ ఎస్.స్వాతి

జనగామ టౌన్, మే 27 ప్రభాతవార్త:
జనగామ డిపో నుండి రెండు కొత్త డీలక్స్ సర్వీసులు ఈనెల 28 (బుధవారం) జనగామ నుండి నిజామాబాద్ వరకు సర్వీస్ ప్రారంభం అవుతున్నాయని డిపో మేనేజర్ ఎస్.స్వాతి మంగళవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ సర్వీస్లు వయా హన్మకొండ, హుజురాబాద్, కరీంనగర్, జగిత్యాల్, కురుట్ల, మెట్పల్లి, ఆర్మూర్ మీదగా నిజామాబాద్ వరకు ఉంటాయని, సంబంధిత సర్వీస్ వివరాలు, డీలక్స్ నెంబర్ ఎన్‌జడ్‌బి1 ఉదయం 5గంటలకు జనగామలో బయలుదేరి వయా హన్మకొండ, హుజురాబాద్, కరీంనగర్, జగిత్యాల్, కురుట్ల, మెట్పల్లి, ఆర్మూర్ మీదుగా నిజామాబాద్‌కి 11.50ని.లకు చేరుతుందని, తిరిగి నిజామాబాద్‌లో ఒంటి గంటకి బయలు దేరి జనగామకి సాయంత్రం 07.45ని.లకి చేరుకుంటుందని, అలాగే మరొక డీలక్స్ నెంబర్ ఎన్‌జడ్‌బి2 ఉదయం5.45ని.లకు జనగామలో బయలుదేరి వయా హన్మకొండ, హుజురాబాద్, కరీంనగర్, జగిత్యాల్, కురుట్ల, మెట్పల్లి, ఆర్మూర్ మీదుగా నిజామాబాద్‌కి 12.35ని.లకు చేరుతుందని, మరల తిరిగి నిజామాబాద్‌లో1.45ని.లకి బయలుదేరి జనగామకి సాయంత్రం 08.45 ని.లకి చేరుకుంటుందని తెలిపారు. అలాగే జనగామ నుండి నిజామాబాద్‌కి పెద్దలకు రూ.430చార్జీ ఉంటుందని, అలాగే పిల్లలకి రూ.230చార్జీ ఉంటాయని కావున జనగామ పరిసర ప్రాంత ప్రయాణీకులు సదుపాయాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు.

"వార్త" ప్రభావం..

## సింగిల్‌ఫేజ్ తొలగించి నూతనట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

బచ్చన్నపేట, మే 27 ప్రభాతవార్త :
విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గృహోపకరణాలు దగ్ధం అనే శీర్షికన మంగళవారం "వార్త జాతీయ దినపత్రిక"లో వచ్చిన కథనంపై విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి బచ్చన్నపేట మండలం గంగాపురం గ్రామంలో సమస్య ఉన్న సింగిల్ ఫేస్ పాత ట్రాన్స్ఫార్మర్‌ను తొలగించి దాని స్థానంలో నూతన సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. విద్యుత్ అధికారులు డిఈ లక్ష్మీనారాయణ, ఎఈ సతిష్, లైన్‌మేన్ భవన్‌రెడ్డి గంగాపురం గ్రామంలో విద్యుత్ మరమ్మత్తులు చేశారు. గంగాపురం గ్రామంలో ప్రజలు మాట్లాడుతూ "వార్త" పత్రికలో గంగాపురం గ్రామానికి సంబంధించిన విద్యుత్ సమస్య పరిష్కారంకోసం కృషి చేసినందుకు వార్త పత్రికకు కృతజ్ఞతలు తెలియచేశారు.




## రాజ్యాంగ స్ఫూర్తి రమాబాయి అంబేద్కర్

జనగామ టౌన్, మే 27 ప్రభాతవార్త :
రాజ్యాంగాన్ని రాయాలంటే జ్ఞానం కావాలి.. విశ్వజ్ఞానాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందారంటే ఆయన సతీమణి రమాబాయి అంబేద్కర్‌కు తాను కూలీపనిచేసి వచ్చిన డబ్బులను తన భర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పంపించి పై చదువులు చదివించిన త్యాగశీలి రమాబాయి అంబేద్కర్ అని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ అన్నారు. జనగామ అంబేద్కర్ విగ్రహంవద్ద కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతిసభ ఘనంగా నిర్వహించి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ మహారాష్ట్ర వనందు బొంబాయిలో రుక్మిణి- భీకు దోత్రే పుణ్యదంపతులకు ఫిబ్రవరి 7, 1894లో జన్మించిందని, రమాబాయి 9ఏళ్లు, అంబేద్కర్‌కు15 సంవత్సరాల వయసులో 1906, ఏప్రిల్ 4న బాల్యంలోనే వివాహం జరిగిందని తెలిపారు. వీరు ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చారు. వారి పిల్లలు 5గురు మరణించారు. రమాబాయి అంబేద్కర్ కూడ మే 27, 1935న మరణించారు. రమాబాయి అంబేద్కర్ తన కుటుంబం సర్వస్వం సమాజ సేవకే అంకితం చేశారు. ఈరోజు సర్వసత్తాక సామ్యవాద సర్వ బహుమా ధికార గణతంత్ర రాజ్యాంగం ద్వారా సర్వహక్కులు పొందుతున్నామంటే అంబేద్కర్ నడిపించడంలో ఆమెత్యాగం ఎంతోఉందని పరశురామ్ కొని యాడారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటోసాధన సమితి సలహా దారులు మల్లిగారి రాజు, నాయకులు పిడుగు ఆశీర్వాదం, తిప్పారపు ప్రసాద్, తాళ్లపెల్లి ఎల్లేష్, బొట్ల రమేష్, కొమ్మ గళ్ళఎల్లయ్య, యస్. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల మహాత్ముడు మంద కృష్ణ

బచ్చన్నపేట, మే27 ప్రభాతవార్త:
బచ్చన్నపేట మండలకేంద్రంలో ఎంఆర్పిఎస్, అనుబంధసంఘాల ముఖ్యనాయకులతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసారాజశేఖర్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న ఢిల్లీ నుంచి వరంగల్ నగరానికి విచ్చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణకు ఘనస్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల శ్రేణులు ప్రతీగ్రామం నుంచి పెద్దఎత్తున స్వాగత ర్యాలీలో పాల్గొనే విధంగా వాహనాలతో ఉదయం 10గంటలకు వరంగల్ రైల్వేస్టేషన్‌కు తరలిరావాలని కోరుతూ సమావేశంలో ప్రకటించారు. బచ్చన్నపేట మండల నాయనాయకత్వంతో పని విభజన చేసి, గ్రామాలకు ఇంచార్జీలను నియమించి ఆయాగ్రామాల నుంచి వాహనాలను ఎక్కువ మొత్తంలో తరలించాలని కోరారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఇనుముల నర్సయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాలరాజు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు పాకాల కుమార స్వామి, బందారం చిరంజీవి మాదిగ, మాజీ సర్పంచ్ గందమల్ల ఇస్తారి, కర్రెప్రకాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అల్వాల అనిల్‌కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు అల్వాల వి జయ్ మాదిగ, కొల్లూరి సంపత్ మాదిగ, అల్వాల రాజేష్ మాదిగ, బావాండ్లపల్లి సంజయ్ మాదిగ, కర్రె నవీన్ మాదిగ, అల్వాల శ్రీకాంత్ మాదిగ, కర్రె సురేష్ మాదిగ, కర్రె సుమన్, ఉప్పరి వెంకటేష్ అల్వాల పవన్ తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రఘునాథపల్లి, మే 27 ప్రభాతవార్త:
స్మార్ట్ ఫోన్ వాడే ప్రతీఒక్కరు సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్ఐ కట్టుమల్లు తెలియజేశారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో రఘునాథపల్లి పోలీసుల ఆధ్వర్యంలో జాగృతి కళాబృందం వారు యువత డ్రగ్స్, గంజాయి, గుట్కావంటి మత్తు పదార్థాలకు బానిసగామారి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దంటు వారి పాటలతో ప్రజలకు వివరించారు. అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యంసేవించి వాహనం నడపరాదని, జాతీయరహదారిపై ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, జాగృతి కళాబృందం సభ్యులు, మండల ప్రజలు పాల్గొన్నారు.






## రైతులను దోచుకుంటున్న దొంగలు

వేలేర్/భీమదేవరపల్లి మే 27 ప్రభాతవార్త:

వేలేరు మండలంలో రైతుల దోచుకుంటున్న సంఘటన చోటు



చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేలూరు గ్రామానికి చెందిన గుండు అశోక్ వ్యవసాయ క్షేత్రంలో పశువుల కోసం పశుగ్రాసాన్ని వర్షానికి తడవకుండా 3 వేలవిలువ కలిగిన పరదాలను కప్పడం జరిగింది. నిన్నటి సోమవారం రోజు అర్ధరాత్రి పరదాలను దొంగలుంచడం జరిగింది. రైతులు తమ కష్టంతో పంటలు పండించి పంట దిగుబడే రాక కష్టాలు పడుతున్న ధాన్యంతో పాటు వ్యవసాయ సామాగ్రిలను దొంగలించడం మంచి పరిణామం కాదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు

## సన్మాన సభకు తరలిరండి

కేసముద్రం, మే 27, ప్రభాతవార్త

మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించిన యోధుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగను సన్మానించుకునేందుకు ఈనెల 31న వరంగల్ లో ఏర్పాటు



చేసిన సన్మానసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్ కోరారు. స్థానిక పూలే సెంటర్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి గ్రామ కమిటీలు, మాదిగ ప్రజలు మేధావులు ప్రజా సంఘ నాయకులు, ఆసరా పెన్షన్స్ పొందుతున్న వారు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్, సీనియర్ నాయకులు మిట్ట గడుపుల జలేందర్, ఏర్పుల మహేష్,ఈదురు సామెల్, పందుల వేణు, దాసరి సురేష్, ఎండి నాగుల్ మీరా, గుండేటి యాకయ్య, కొమ్ము బాబు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంపై దాడి సిగ్గుచేటు

కేసముద్రం, మే 27, ప్రభాతవార్త

సిరిసిల్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి సిగ్గుచేటని కె టి ఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వాంకుడొత్ తరుణ్ నాయక్ విమర్శించారు. ఈ సంఘటనను ఖండిస్తున్నామన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసు,మిస్ వరల్డ్ అవమాన ఘటనల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే సిరిసిల్లలో ఇలాంటి కుట్రలు జరుగుతున్నాయన్నారు. సిరిసిల్లలో మాజీ మంత్రి కేటీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడానికి యత్నించగా నాయకులు ధైర్యంగా అడ్డుకున్నారన్నారు. అయితే వారి పై దాడి చేసిన చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్న మన్నారు...ప్రజాపాలన అని చెప్పుకుని గద్దెనెక్కి ఇప్పుడు రౌడీ పాలన చేస్తూ ప్రశాంతంగా ఉన్న నాయకులపై దాడులకు దిగడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే దాకా ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని నిరంతరం నిలదీస్తామని అన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

పరకాల మే 27 (ప్రభాత వార్త)

నేడు 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవి చందర్ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని.. సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆయన చెప్పారు. 9666919190 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని తెలిపారు.

## ఇంట్లోకి చేరిన వర్షపు నీరు

గూడూరు, మే 27, ప్రభాతవార్త



భారీ వర్షం కారణంగా వరద నీరు ఇంట్లోకి చేరి కుటుంబ సభ్యులు ఇబ్బంది పడిన సంఘటన మండలంలోని నాయకపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. ఇటీవల కొత్తగా రోడ్డు నిర్మాణం చేపడుతున్న క్రమంలో వరద నీరు సాఫీగా వెళ్లని పరిస్థితి ఉండడంతో రోడ్డు పక్కన ఉన్న ఎరుకల మల్లయ్య ఇంటిలోకి వరద నీరు చేరుకుంది. దీంతో భార్యాభర్తలు ఇద్దరు ఆందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకుని అదే గ్రామంలోని వారి సమీప బంధువులు వారిని తమ ఇంటికి తీసుకొని వెళ్లి ఆశ్రయం కల్పించారు. రోడ్డు నిర్మాణం వల్ల సైడ్ డ్రైన్ పూడిపోవడంతో వర్షపు నీరు ఇంట్లోకి చేరినట్లు గ్రామస్తులు తెలిపారు .

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ

గూడూరు మే 27 ప్రభాతవార్త

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఎస్సీ సబ్ ప్లాన్ స్కీం కింద మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు మంగళవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎస్సీ సబ్ ప్లాన్ కింద నిధులు మంజూరైనట్లు ఆయన



తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ఎండి రసూల్ తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన సిపిఐ జిల్లా మహాసభలు హాజరైన జాతీయ నాయకులు.

హసన్ పర్తి, మే 27, ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో రెండు రోజులపాటు నిర్వహించబడుతున్న సిపిఐ రెండవ మహాసభలు మంగళవారంతో ముగిసాయి. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభల ముగింపు సమావేశంలో జాతీయ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర సభ్యుడు తక్కల్లపల్లి శ్రీనివాస్ లో పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను, నియమాలను ప్రజల్లోనికి తీసుకెళ్లి అధిక మొత్తంలో సభ్యత్వాలను చేయించాలని సూచించారు. సామ్రాజ్యవాద పోకడలను ఎప్పటికప్పుడు పసిగడుతూ, వాటికనుగుణంగా మార్పు చెందాలని సూచించారు.. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కులకై నిరంతరం పోరాటం చేసి నిలబడాలని తద్వారా పార్టీ మనుగడ మరింతకాలం కొనసాగుతుందని తెలిపారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మరింత ఉత్సాహంతో ప్రతి కామ్రేడ్ ముందుకు పోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎండగట్టుటకు అనునిత్యం పోరాటాలు చేయాలని, తద్వార నే ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పొందుతామని అన్నారు. సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తూ వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా హరిస్తున్న ప్రభుత్వ చర్యలను ఈ సభ ద్వారా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభల్లో స్థానిక నాయకత్వం నేదునూరి జ్యోతి, మోతిలింగారెడ్డి, తోట బిక్షపతి నద్దునూరి అశోక్, భాష బోయిన సంతోష్, నేదునూరి రాజమౌళి, అందరి శ్రీనివాస్, మట్టెల ఎల్లేష్ తదితరులు. పాల్గొన్నారు.




## నిషేధిత పదార్థాల పట్టివేత

భీమదేవరపల్లి మే 27 ప్రభాతవార్త:

ముస్తాపూర్ గ్రామంలో ప్రభుత్వ నిషేధ పదార్థాలను స్థానిక ఎస్సై సాయి బాబు పట్టుకున్నారు. మంగళవారం రోజున స్థానిక ఎస్సై తెలిపిన



వివరాల ప్రకారం ముస్తవాపూర్.గ్రామానికి చెందిన ఏలాగందుల కృష్ణమూర్తి కిరాణా షాప్ లో 12,500 రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ నిషేధిత పదార్థాలైనపొగకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని తెలిపారు.ప్రభుత్వ నిషేధిత పదార్థాలు అయినా పొగాకుసంబంధిత పదార్థాలను అమ్మిన సర్వరా చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణ స్వాగతం కు తరలి రావాలి

బీమదేవరపల్లి మే 27 ప్రభాతవార్త:

పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ స్వాగతం కు భారీగా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో వారు



మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుండి వరంగల్ టు ఈనెల 31న విచ్చేయుదున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు వరంగల్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మంద రాజు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జున్ను దినేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు సురేందర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట బిక్షపతి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్ చందర్ మాడుగుల స్వామి ఐలపాక స్వామి మహేందర్ రాజేష్ దిలీప్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ సీఈవో ఆకస్మికతనికి

భీమదేవరపల్లి మే 27 ప్రభాతవార్త:

గ్రామపంచాయతీలను హనుమకొండ సీఈవో విద్యాలత ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం రోజున మండల పరిధిలోని ముల్కనూర్ భీమదేవరపల్లి గ్రామాలపల్లె ప్రకృతి వనాలను, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను, నిర్మాణం కోసం స్థలాలను, గ్రామాల్లోని డ్రైనేజ్ పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం ఏపీవో రంగస్వామి కార్యదర్శులు పూర్ణచంద్ర రాజకుమార్ టెక్నికల్ అసిస్టెంట్లు రవి లావణ్య తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు కృష్ణ శ్వేతా తదితరులు పాల్గొన్నారు



# ఖరీఫ్ సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి

## -ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న ప్రభుత్వం కనీస వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా తక్షణమే వ్యవసాయ ప్రణాళిక ప్రకటించి,యాసంగి సీజన్ రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన,బేషరతుగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ(ఐక్య)-ఎంసిపిఐయు ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతు రాజ్యం అని గొప్పగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాదని రైతాంగం ఆరుగాలం కష్టించి యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని సరైన పద్ధతుల్లో కొనుగోలు చేయకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లర్లపై కొనుగోలు కేంద్రాలపై చర్యలు తీసుకోకుండా మీనవేషాలు లెక్క వేయడం సరికాదన్నారు. ఈక్రమంలో అకాల వర్షాలతో రైతుల ధాన్యాలు తడిసి నష్టపోతున్నారని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటారని సర్క్యులర్ జారీ చేసి చేతులు దులుపుకుంది తప్ప ఎక్కడ తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. మిల్లర్లు అధికారులు కొనుగోలు కేంద్రాల బాధ్యులు కుమ్మక్కై రైతులను నిండా ముంచుతూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెబోయిన చంద్రయ్య, నర్ర ప్రతాప్, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, మహమ్మద్ రాజా సాహెబ్ మాలి, ప్రభాకర్, సంగం రాజన్న, ఎగ్గని మల్లికార్జున్, పెరబోయిన ఐలోని తదితరులతో పాటు ఉమ్మడి జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు.





# సంక్షేమ పథకాల అమలే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి, మే 27, ప్రభాతవార్త

అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దొంతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఎక్కడ లేనివిధంగా అనేక రకాల కొత్త సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అర్హులకు అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ ప్రజాపాలనను గ్రహించిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని గ్రహించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పల కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్‌గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, పార్టీ కార్యదర్శి జెట్టి రాంమూర్తి, ములుక రాజేష్, ఒరుగంటి రాజు,దూలపల్లి రవీందర్‌రావు, పూల్‌సింగ్, కుమారస్వామి, రంగయ్య, సంతోష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




# మహిళల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం, మే 27, ప్రభాతవార్త

మహిళల ఆర్థికాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఖానాపురం మండల చైతన్య మండల సమాఖ్య 16వ వార్షిక మహాసభ సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు పది కోట్ల 20లక్షల రూపాయల బ్యాంకు రుణాల చెక్కులను సంఘ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాముఖ్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పావలా వడ్డీ రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థిక అభివృద్ధికి నాంది పలికి చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాల్లో సాయం ఉపయోగించుటకు ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ కే.రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీను, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, మండల సమైక్య అధ్యక్షులు పోలోజు కవిత, కోశాధికారి పరిటాల కృష్ణకుమారి, కార్యదర్శి బండి జ్యోతి, ఏపిఎం కందిక సుధాకర్, ఎంపిడివో సునీల్‌కుమార్, సిబ్బంది, సీసీలు, బొమ్మిడి కరుణ, ఎండి. నూర్జ్నసబేగం, నల్ల నర్సయ్య, అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యరాణి, కంప్యూటర్ ఆపరేటర్ ఎరుకొండ శ్రీను, వీవోఏలు కరుణ, శ్రీదేవి, శ్రీలత, సునీత, పద్మ, వీవో అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి మెపా క్వింటా బియ్యం అందజేత

దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త

మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన యాట రవి ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ఒక క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు ఎవరు ఆపదలో ఉన్న చేయి చేయి కలిపి అండగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్, మండల అధ్యక్షుడు ఒరుగంటి తిరుపతి, కార్యదర్శి జెటబోయిన రాజేందర్, మెపా నాయకులు నీరటి మొగిళి, బిక్షపతి, మేక నవిన్, తౌటి రవి, నీరటి సాంబయ్య, పొన్నం రాజు, ఒరుగంటి అశోక్, బోల్ల శ్రీకాంత్, కానుగుల నర్సింహస్వామి, సుధాకర్, రమేష్, కుమారస్వామి, పొన్నం శ్రావణ్, కానుగుల బాను, వేణు, యాట నరేష్, కానుగుల మొగిళి, మాదారపు రమేష్, దండు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థినీలకు అవగాహన

చెన్నారావుపేట, మే 27, ప్రభాతవార్త

తరుచుగా జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలపై యువతకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మండలంలోని స్నేహ సంఘాలను చైతన్యవంతం చేసేందుకు మొబైల్ ఫోన్‌ల ద్వారా మంగళవారం



అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లో స్నేహ సంఘాల ఆధ్వర్యంలో 14 నుండి 18 సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు ఈ సందేశాన్ని విన్నారు. ఎస్ఐ రాజేష్‌రెడ్డి వారికి ఆన్‌లైన్ మోసాలు ఎలా జరుగుతున్నాయి. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఫోన్‌ల వాడకం వాటిలో జరిగే మోసాలపై వివరించారు. మొబైల్ ఫోన్‌లో వచ్చే మెసేజ్‌లు కాల్‌ల జోలికి వెళ్లవద్దన్నారు. అలాగే ఆదపలో ఉన్న వారు 1930 కాల్ సెంటర్ ద్వారా సైబర్ నేరాలు జరిగితే సంప్రదించాలన్నారు. ఇలాంటి వాటిపై యువత అవగాహన కలిగి ఉండి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాయం ఉత్సవానికి సర్వం సిద్ధం

నల్లబెల్లి, మే 27, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలో శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం(అధ్యాయనోత్సవం) సందర్భంగా ప్రత్యేక అలంకరణతో ఈ కోవెల రూపుదిద్దుతుందని జూన్ 1వ తేది ఆదివారం వార్షికోత్సవం సందర్భంగా ద్వజారోహణము, తోరణబంధము, పుణ్యాహవాచనము దేవాలయంలో కొలువుదీరిని దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించడంతో పాటు గణపతి సహిత సకల దేవత అవగాహన హోమము, నవగ్రహ హోమము విశ్వశాంతి హోమము, రుద్రాభిషేకము వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు దేవాలయ శాశ్వతవ ధర్మకర్తలు, తాటిపల్లి రవీందర్, దేవాలయ కమిటి అధ్యక్షులు గందె శ్రీనివాస్‌తో పాటు సభ్యులు పేర్కొన్నారు. ఈ ద్వితీయ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి సహిత రాజరాజేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని భక్తులను కోరారు.



